నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


బుధవారం 3 జనవరి 2024


## ప్రజలకు సంక్షేమాన్ని...

### అభివృద్ధిని అందించే బాధ్యత ప్రభుత్వానిదే

రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ




వివరాలు 5లో


## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- పార్టీలు, రాజకీయాలకు అతీతంగా 6 గ్యారంటీల అమలు.
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ




వివరాలు 4లో


# ప్రజాల ఆరోగ్యం ప్రభుత్వ భాధ్యత..!



- ఇది ప్రజల ప్రభుత్వం
- ప్రజలకు మాటిచ్చి నిలబెట్టుకునే ప్రభుత్వం.

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



సంగారెడ్డి మేజన్ న్యూస్ ప్రతినిధి ; ఇది ప్రజల ప్రభుత్వమని.ప్రజాసంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండలం హనుమంత్ రావు పేట్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమాన్ని ,అభివృద్ధిని అందించే బాధ్యత ప్రభుత్వానిదని, ప్రభుత్వమే ప్రజల ముందుకు వచ్చి, ప్రజలతో మమేకమై ప్రజలకు సంబంధించిన ఇబ్బందులు, సాధక బాదకాలు తెలుసుకుని ఇబ్బందులను తొలగించడం కోసం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. మీ అవసరాలకు సంబంధించిన వివరాలు దరఖాస్తులో నింపి కౌంటర్లలో అధికారులకు ఇచ్చి, రసీదు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. గతంలో ఒకప్పుడు రెవిన్యూ సదస్సులు ఇతర కార్యక్రమాల ద్వారా ప్రజల ముందుకు ప్రభుత్వం వచ్చేదని, ఆనాడు ఇందిరమ్మ పేరిట ఇండ్లు, ఇండ్ల స్థలాలు అందజేశామని గుర్తు చేశారు. ఇప్పుడూ అదే విధంగా సంక్షేమం ప్రజలకు అందిస్తామని మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే మహాలక్ష్మి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని,పేదవారికి ఆరోగ్య భద్రత ఇవ్వడానికి ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద అందిస్తున్న వైద్య సేవలను ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచి వైద్య సేవలను అందిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు.అర్హులకు ఆరు గ్యారెంటీల అమలు కోసం ధరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఒక్కొక్క గ్యారెంటీని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. దరఖాస్తులనుఈ నెల 6 వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందని, అర్హులైన వారందరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగంచేసుకోవాలని కోరారు. ఒకవేళ ఈరోజు దరఖాస్తు ఇవ్వలేని వారు మిగిలిన రోజులలో అయా గ్రామ/ వార్డు అధికారులకు అందజేయవచ్చని తెలిపారు.ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.నారాయణఖేడ్ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని, ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలకు మాటిచ్చి నిలబెట్టుకునే ప్రభుత్వమని మంత్రి పేర్కొన్నారు.అనంతరంమంత్రి మహిళల నుండి ధరఖాస్తులను స్వీకరించి రసీదు అందజేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఆరు గ్యారంటీలపై, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పైమహిళలతో మంత్రి మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించి ప్రజలందరిలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. అర్హులందరికీ అయా పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.సభ ప్రారంభమైన వెంటనే అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. మంత్రి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాజీ ఎంపీ సురేష్ షట్కార్, డిపిఒ, డిఎఫ్ఓ, డి.ఎస్.పి.అయా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారి , తహసిల్దార్, ఎంపీడీవో, గ్రామ సర్పంచ్, ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సభలో...

## ప్రతీ దరఖాస్తును స్వీకరించాలి

ప్రజా పాలన ద్వారా అర్హత గల ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారందరికీ లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన సభలలో ప్రజల అందించే అన్ని రకాల దరఖాస్తులను స్వీకరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని హవేలీ ఘనపూర్ మండలం , బ్యాతోల్ గ్రామం లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సభను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ నెల 6 వ తేదీ వరకు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లలో అందించాలని, దరఖాస్తుదారులు నిజమైన సమాచారాన్ని ఫారములో పొందుపర్చాలని, తద్వారా అర్హత గల లబ్దిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌలభ్యం కోసం ఎన్ని కౌంటర్లను ఏర్పాటు చేశారు, దరఖాస్తులను అందుబాటులో ఉంచారా, దరఖాస్తులు నింపేందుకు వాలంటీర్లు, సిబ్బంది ప్రజలకు సహకారం అందిస్తున్నారా, తాగునీరు, కూర్చునేందుకు కుర్చీలు వంటి తగిన సదుపాయాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా వంటి అంశాలను పరిశీలించారు. ఇప్పటివరకు స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని, ఎక్కువగా ప్రజలు ఏ పథకం కోసం దరఖాస్తు చేస్తున్నారనే వివరాల గురించి అధికారులను ఆరా తీశారు. ఎలాంటి ఫిర్యాదులకు అస్కారం లేకుండా ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లాలో సాఫీగా నిర్వహిస్తూ పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని సూచించారు. దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదును అందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి / జిల్లా మైన్స్ - జియాలజీ శాఖ సహాయ సంచాలకులు జయరాజ్ , మండల ప్రత్యేక అధికారిణి విజయలక్ష్మి తహసీల్దార్ నారాయణ , సర్పంచ్ భూపాల్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు .



## ఎమ్మెల్యే గాంధీకి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన మిద్దెల మల్లారెడ్డి



మియాపూర్,మేజర్ న్యూస్ : 2024నూతన సంవత్సరం సందర్భంగా శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి మంగళవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి : మేయర్







నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఈ సంవత్సరం ప్రజలకు అప్రతిహతమైన గెలుపునందించే సంవత్సరం కావాలని, కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో కలిసి మెలిసి ఉండాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేటర్లు, కమిషనర్, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, సీనియర్ నాయకులు, యువ నాయకులు మంగళవారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## సికింద్రాబాద్ శాసన సభ్యులు పద్మారావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి బీఆర్ఎస్ కార్పొరేటర్ సామల హేమ సికింద్రాబాద్ శాసన సభ్యులు పద్మారావు గౌడ్ కు తన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒడియన్ శ్రీను, కె.పి. యాదవ్, జాకీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



జియాగూడ ఇమాంపురలోని నవభారత్ సంఘం సభ్యులు సి. పురుషోత్తం, జి. మహేందర్, లక్ష్మీనారాయణ, కిషన్, ఆనంద్, కాలనీ వాసులు అంతా కలిసి మంగళవారం అయోధ్య శ్రీరాముని అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



దుందిగల్ మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం సందర్భంగా మేడ్చల్ జిల్లా బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లి విరియాలని, ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం గడపాలని కోరుకుంటున్నానన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు నిర్దేశించుకుని, వాటిని సాధించేలా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌ను నిబద్ధతతో కొనసాగిద్దాం

**మొక్కలు నాటి లిమ్స్ ఆసుపత్రి టీమ్‌కు మొక్కలు అందజేసిన వృక్షజీవి డాక్టర్ మార్కండేయులు**





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః నూతన సంవత్సరంలో ప్రజలంతా మంచి ఆరోగ్యంతో సంతోషంగా ఉండాలని అందుకోసం కాలుష్యం లేని మంచి వాతావరణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వృక్షజీవి డాక్టర్ మార్కండేయులు ఆకాంక్షించారు. కాలుష్య రహిత సమాజ నిర్మాణం కేవలం పచ్చదనంతోనే ముడిపడి ఉందని ఆ దిశగా ప్రతి ఒక్కరు అన్ని ఆనందకర సందర్భాలలో మొక్కలు నాటి పెంచే మంచి అలవాటును అందరూ అలవర్చుకోవాలని కోరారు. సెలబ్రిటీ నుండి స్టూడెంట్స్ వరకు ప్రతి ఒక్కరూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో పాల్గొని మూడు మొక్కలు నాటి మరో ముగ్గురికి ఆ ఛాలెంజ్‌ను విసిరి తమ వంతు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్‌కు చెందిన ప్రముఖ మల్టి స్పెషాలిటీ లిమ్స్ హాస్పిటల్ వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీనివాసపురంలో ప్రారంభమైన ప్రవచన సప్తాహం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో వనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాసపురం కాలనీ గ్రంథాలయం భవన ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం ప్రవచన సప్తాహ కార్యక్రమం ప్రారంభమయింది. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వేద పండితులు వెల్లంకి సత్యనారాయణ శాస్త్రి, సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి, సుగ్గున శ్రీ రాములు, శ్రీనివాసపురం కాలనీ మహిళా భక్తులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రవచన కర్త కుప్పా శ్రీనివాసమూర్తిని సన్మానించారు. అనంతరం జరిగిన శ్రీ సీతారామ కళ్యాణం ప్రవచన కార్యక్రమం ఆహుతులను ఆకట్టుకుంది.

## జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్ సంబరాల 2023 గోడ పత్రిక ఆవిష్కరణ



కాప్రా,మేజర్ న్యూస్ : జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్ సంబరాలు 2023 గోడపత్రికను మంగళవారం ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక గత 35 సంవత్సరాలుగా విద్యార్థుల్లో సైన్స్ పై ఆసక్తిని మరియు సైంటిఫిక్ టెంపర్ పెంచేందుకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నందుకు మరియు గత ఎనిమిది సంవత్సరాలుగా నిరంతరంగా బీపీ షుగర్ పేషెంట్ కి చక్రిపురం క్రాస్ రోడ్ లోని రీ చక్రి విద్యానికేతన్ హై స్కూల్లో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ అధ్యక్షులు పిట్టల నాగరాజు మాట్లాడుతూ చెకుముకి సైన్ సంబరాలు 2023 లను మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో పాఠశాల స్థాయి జనవరి 19 న, మండల స్థాయి జనవరి 27 న, జిల్లా స్థాయి ఫిబ్రవరి 3 న, రాష్ట్రస్థాయి ఫిబ్రవరి 9, 10, 11 వ తేదీల్లో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక అనేక కార్యక్రమాలకి అన్నివేళలా సహకరిస్తున్న ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కి జన విజ్ఞాన వేదిక నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు దుర్గా చారి శివ ప్రసాద్ మరియు పార్టీ సీనియర్ నాయకుడు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ కృషితో నందనవనం స్మశాన వాటిక పనులకు మోక్షం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనంలో మంగళవారం కార్పొరేటర్ భానుత్ సుజాత నాయక్ స్మశాన వాటిక పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చాలాకాలంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా నిదులు మంజూరై కొన్నిసాంకేతిక కారణాలతో పనులు ప్రారంభం కాకపోవడం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకొని కాంట్రాక్టర్ తో మాట్లాడి తక్షణమే పనులు ప్రారంభించాల్సిందిగా కోరడంతో నేడు పనులు ప్రారంభించడం జరిగింది .పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్మశాన వాటిక అధ్యక్షుడు దయ్యాల వెంకటేష్, ఆర్టీసీ కృష్ణ, స్టార్ నరసింహ, సతీష్ గౌడ్ ,రేణుక గౌడ్ ,మమత, మల్లేష్ గౌడ్ ,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,రామచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## షేక్ పేటలో అజహరుద్దీన్ పర్యటన



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ లో పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ అజహరుద్దీన్ షేక్‌పేట డివిజన్‌లో ప్రజాపాలన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. కార్యక్రమం లో షేక్‌పేట డివిజన్ అధ్యక్షుడు డి సత్యనారాయణ, ఫహీమ్, అఫ్రోజ్, ఫైసల్, ముజీబ్, మక్బూల్, ఒమర్, కమ్రాన్, సి రమేశ్, కంది నారం రెడ్డి, జ్యోతి, సోనీ, స్వరోప, గేతమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హిందీ ప్రచార సభలో జరుగుతున్న అవకతవకలపై దర్యాప్తు జరపాలి

## పూర్వ ఉద్యోగుల డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హిందీ ప్రచార సభను ఆక్రమించి అవినీతి ,అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని హిందీ ప్రచార సభ పూర్వ ఉద్యోగులు ఆర్.పికపూర్, కె.నరేందర్, మహేష్ సింగ్, నమ్రతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో హిందీ ప్రచార సభలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. నాంపల్లి స్టేషన్ రోడ్ లోని , ఎల్ ఎన్ గుప్తా మార్గంలో ఉన్న హిందీ ప్రచార సభను ఆక్రమించి, ఆ సొసైటీలో దాదాపు 200 వందల కోట్ల నిధులు దోచుకున్న 1.షేక్ గైబువలి, చెంద్రదేవ్ కౌడే, సురేష్ పూరిలపై చర్యలు తీసుకోవాలన్నారు. హిందీ ప్రచారం కోసం హైద్రాబాద్ 1935లో స్థాపించిన హిందీ ప్రచార సభ 1966లో రిజిస్ట్రేషన్ గుర్తింపు పొందిందన్నారు. 1966లో హిందీ ప్రచార సభ ట్రస్ట్ కు చైర్మన్ గా 1.ఎల్ఎన్. గుప్తా, బాదామి భాయ్ మెంబెర్, అచిత రెడ్డి ట్రస్ట్ మెంబెర్, గుల్బర్గాకు చెందిన మల్లప్ప కొల్లూర్ ట్రస్ట్ మెంబెర్, మోహన్ లాల్ ట్రస్ట్ మెంబెర్ ల పేరుతో రిజిస్ట్రేషన్ అయిందన్నారు. తదనంతరం హిందీ ప్రచార సభను అక్రమంగా ఆక్రమించిన షేక్ గైబువలి, చెంద్రదేవ్ కౌడే, సురేష్ పూరి ట్రస్ట్ ను అన్యాక్రాంతం చేశారని ఆరోపించారు. ట్రస్ట్ లో జరుగుతున్న అన్యాయాలను నిలదీసిన సిబ్బంది ఆర్.పి కపూర్, కె.నరేందర్, మహేష్ సింగ్, నమ్రతలను అన్యాయంగా తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారం, న్యాయస్థానం, పబ్లిక్, విద్యార్థులను తప్పుదారి పట్టించి హిందీ ప్రచార సభ హైదరాబాద్ సొసైటీ 59 సంవత్సరాల నుండి సొసైటీ రిజిస్టర్ పునరుద్ధరించకుండా అందులోని వ్యక్తులు కోట్ల డబ్బులు దన్నుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వ స్టాంప్ డిపార్ట్మెంట్ ను, న్యూఢిల్లీలోని భారత విద్యా ప్రభుత్వ(హెచ్.ఆ.ర్.డీ) మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ నిధులను ప్రక్కదారి పట్టిస్తున్నదని అన్నారు. విద్యార్థుల నుండి భారీ మొత్తంలో వసూలు చేసిన ఫీజులను దుర్వినియోగం చేయడం, వారి భవిష్యత్తును దెబ్బతీన వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. హిందీ ప్రచార సభ, హైదరాబాద్ దక్షిణ భారతదేశంలో హిందీని ప్రచారం కోసం 1935 సంవత్సరంలో ఏర్పాటు చేశారని అన్నారు. హిందీ ప్రచార సభ, రిజిస్ట్రేషన్ నం.101/1960), హిందీ మాట్లాడని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలలో ప్రచారం కోసం దీని ఏర్పాటు చేశారని అన్నారు. టీఎస్ కార్యాలయం గ్రాడ్యుయేషన్ స్థాయి వరకు వివిధ హిందీ పరీక్షలను నిర్వహించి, ఉపాధ్యాయ శిక్షణా కోర్సులను కూడా ఏర్పాటు చేసి లక్షల రూపాయలు గ్రాంట్ రూపంలో సెంట్రల్ హిందీ డైరెక్టరియల్, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ ద్వారా పొందుతున్నారని అన్నారు. దీనికి అదనంగా హిందీ ప్రచార సభ హైదరాబాద్లో వివిధ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తోందని ఆరోపించారు. ట్రస్ట్ ఆస్తులను సైతం అమ్ముకుని కోట్ల నిధులు దోచుకున్నారని ఆరోపించారు. నాంపల్లిలోని హిందీ ప్రచార సభకు చెందిన ట్రస్ట్ భూమిని కోట్లలో అమ్ముకున్నారని ఆరోపించారు. ట్రస్ట్ లో జరుగుతున్న అవినీతిపై హైద్రాబాద్ కలెక్టర్, చీఫ్ జస్టిస్ తెలంగాణ ప్రభుత్వం, సిబిఐ, తెలంగాణ డిజిపి, సెంట్రల్ హోమ్ మినిస్ట్రీ, హైద్రాబాద్ సిటీ కమిషనర్, చీఫ్ సెక్రటరీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లకు పిర్యాదు చేశామని అన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఈ ట్రస్ట్ పై దర్యాప్తు చేసి నివేదిక ఇవ్వాలని చీఫ్ సెక్రెటరీ, ప్రిన్సిపాల్ హోమ్ కు ఆదేశాలు ఇచ్చారని అన్నారు. గత నెలలో నాంపల్లిలోని ప్రధాన కార్యాలయం హిందీ ప్రచార సభను హైద్రాబాద్ కలెక్టర్ సీజ్ చేయడం జరిగిందన్నారు. హిందీ ప్రచార సభ ట్రస్ట్ నిధులు దోచుకొన్న మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారిపై సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దర్యాప్తు చేయించి, ప్రభుత్వనికి చెందిన ఆస్తులను కాపాడాలని కోరుతున్నామని అన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్,కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





చందానగర్,మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్తంగా రాజీవ్ గృహకల్ప లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ప్రతి కాలనీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ఐదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. జడ్జిలుగా డా.రజని,టి.వరలక్ష్మి వ్యవహరించారు.ఈ సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్,కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కె. సాయిబాబా మాట్లాడుతూ మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలే పండుగలని అన్నారు. ధనుర్మాసంలో వచ్చే పండుగ సంక్రాంతి పండుగ అని, ఈ పండుగకు సమాజంలో ప్రత్యేకమైన విశిష్టత ఉందని అన్నారు. ఈ ధనుర్మాసంలో మహిళలు ఉదయాన్నే లేచి, ఇంటి పరిసరాలలు పరిశుభ్రం చేసుకొని, ఇంటి ముందు రకరకాల రంగులతో, రంగవల్లులు తీర్చి దిద్ది, గొబ్బెమ్మలతో అలకరించటం మన ప్రాచీన సంప్రదాయం అని అన్నారు. ఈ రంగవల్లులు వేసే ప్రక్రియలో జరిగే వ్యాయామంతో, మహిళలకు అనేక గైనిక్ వ్యాధులు రాకుండా ఉండటానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. అలాగే పరిసరాల పరిశుభ్రతతో, ఇంటిలోకి క్రిమి కిటకాలు ప్రవేశించకుండా మనం ఆరోగ్యంగా ఉండటంతో బాటు అందంగా ఇంటికి అలంకరణగాకూడా ఉంటాయని తెలిపారు. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ కల్చర్ వచ్చిన తర్వాత మన సంస్కృతి, సంప్రదాయాలు రోజు రోజుకి కనుమరుగు అవుతున్నాయని అన్నారు. మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించి, భవిష్యత్తు తరాలకు అందించటానికి ఈ పోటీలు ఏర్పాటు చెయ్యటం జరిగిందని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి తీయటానికి అవకాశం ఉందని అన్నారు కోవిడ్ వైరస్ దృష్ట్యా ఈ సంవత్సరం జంట సర్కిళ్ల పరిధిలో పరిమిత కాలనీలలో పోటీలు నిర్వహించి, అక్కడే బహుమతులు అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిల్ మల్లేష్, మరియు స్థానిక మహిళా నాయకురాళ్లు అనసూయ దేవి, కృష్ణకుమారి, భూదేవి , విజయలక్ష్మి , అనూష తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి : నర్సారెడ్డి భూపతి రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : మ్యాక్స్ కంపెనీ కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, సూపర్ మాక్స్ కంపెనీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి వారికీ న్యాయం జరిగేలా చూస్తానని నరసారెడ్డి భూపతిరెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం సూపర్ మాక్స్ పరిశ్రమ యాజమాన్యం కంపెనీని లాకౌట్ చేసి దాదాపు 18 నెలలు గడుస్తున్న యాజమాన్యం తమ గోడును పట్టించుకోవడం లేదని కార్మికులు మంగళవారం కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతి రెడ్డి మాట్లాడుతూ సూపర్ మాక్స్ కంపెనీ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, జిల్లా ఇంచార్జ్ మంత్రులు ఐ.టి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ గత 18 నెలలుగా 1000 మంది కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. 12 నెలల నుండి తాము రిలే నిరాహార దీక్షలు చేపట్టినప్పటికీ తమను పట్టించుకున్న పాపను పోవట్లేదని వాపోయారు. ఈ సందర్భంగా దీక్షలో కూర్చున్న రంగన్న, రామకృష్ణ రెడ్డిలకు కార్మికులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీకి చందానగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకొని శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్,పార్నంది శ్రీకాంత్,శ్రీ బేకర్స్ యజమాని,బిట్ల శ్రీకాంత్ రెడ్డిలు ఎమ్మెల్యే గాంధీని శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా కృషి : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా కృషి చేస్తానని, 2024 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద, సమృద్ధి కలుగాలని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆకాంక్షించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో 130 సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్. నాయక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ముమ్మిడిశెట్టి వాసు యువసేన అధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ లను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్.ఎస్.వాసు, ఎస్.అర్. నాయక్ నగర్ సంక్షేమ సంఘం అద్యక్షులు టీటీకే.శ్రీనివాస్, సభ్యులు గోపాల్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, చొడగం శ్రీనివాస్, కిషోర్, బాబీ, సభ్యులు, కాలనీ వాసులతో పాటు ముమ్మిడిషెట్టి వాసు యువసేన సభ్యులు మారుతి నాయుడు పిప్పల, చారి, రెడ్డి వేణు బాబు, ఫణి, సుధాకర్, వెంకట్, సాయి, దారెల్లి రవి, గోపాల్ రావు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29 వరకే పరిషత్ పరీక్షల ఫీజు గడువు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహించే ప్రాథమిక, ప్రవేశ, విశారద పూర్వోత్తర భాగాల వార్షిక పరీక్షలకు ఫీజు చెల్లించాల్సిన గడువు ఈ నెల 29 వరకే ఉన్నదని ప్రధాన కార్యదర్శి డాక్టర్ జై చెన్నయ్య వెల్లడించారు. మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో... ఆబిడ్స్ తిలక్ రోడ్డులోని సారస్వత పరిషత్తు లో ఫిబ్రవరి 10 ,11 తేదీల్లో పరీక్షలు జరుగుతాయని అన్నారు. పరిషత్తులోనే పరీక్ష ఫీజు చెల్లించి దరఖాస్తు సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వాలు మారిన పేదల బతుకుదెరువు గూడుకు కరువే

## డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



రాయపోల్ మేజర్ న్యూస్: ప్రభుత్వాలు మారిన పేదల బతుకుదెరువు గూడు లేక నివసిస్తున్న దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండల్ పెద్దఅరేపల్లి గ్రామనికి చెందిన కుమ్మరి నరసమ్మ కుటుంబాన్ని మంగళవారం నాడు దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు ప్రభుత్వం ఆ కుటుంబాని ఆదుకోవాలని కోరాడు.

ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన పేదల బతుకులు మారడం లేదన్నారు. పెద్ద అరేపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి నరసమ్మ, భర్త రాజయ్య ఇల్లు వానలకు కూలిపోయి భయభ్రాంతులతో బతుకుతున్న పరిస్థితుల్లో జీవిస్తున్నారని అన్నారు, కుమ్మరి నర్సమ్మకు ఒక్క కుమారుడు కనకయ్య తనకు ఇద్దరు కుమారులు ఒక కూతురు కనుకయ్యకు ఆరోగ్యం బాలేక ఇంటి దగ్గరనే కనకయ్య తండ్రి తల్లి వయసు మీద పడడంతో నడిచే పరిస్థితి కూడా లేదన్నారు,తన భార్య కలవ్వ ఇద్దరు కొడుకులను కూతుర్ని తన రెక్కల కష్టం మీద పిల్లలను చదివిస్తూ కుటుంబానికి పెద్ద పెద్దదిక్కయింది కుటుంబంలో ఎవరికి జీవన ఉపాధి లేక ఉండనీకి ఉండే ఇల్లు కూలిపోయి చావు బ్రతుకుల మధ్య కుటుంబని పోషిస్తున్న పరిస్థితి ఉందన్నాడు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రెండోవ కొత్త ప్రభుత్వంగ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, దుబ్బాక నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన కొత్త ప్రభాకర్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేసి, ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి గారు ఎలక్షన్ల ముందు ప్రజలతో ఉంటా ప్రజలకు కష్టం వస్తే అర్ధరాత్రి అయినా ఆదుకుంటా అని మాటలకే పరిమితం కాకుండా మీకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల కష్టాల్లో భాగ్యసామ్యమై పార్టీకే పరిమితం కాకుండా పార్టీ ని పక్కనపెట్టి కొత్త ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలను ఆ కుటుంబానికి మొదటి విడుదల్లోనే అందించాలని కోరారు.

# విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం 10వ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన-ఉపాధ్యాయుడు మంగీలాల్ అన్నారు.మంగళవారం బొల్లారం జిల్లా పరిషత్ పాఠశాలలో, విద్యార్థుల తల్లిదండ్రులకు... కార్మికుల హాలిడే ను.. పురస్కరించుకొని..100% శాతం పిల్లల తల్లిదండ్రుల.. మీటింగ్ కు వచ్చేవిధంగా సమావేశం ఏర్పాటు.. చేశారు.మార్చి 18,2024 నుండి పబ్లిక్ పరీక్షలు ఉన్నాయి, కావున పిల్లలకు.. చదుయేతారా.. పనులు చెప్పకూడదని.. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంగీలాల్ ప్రతిజ్ఞ చేపించి... సబ్జెక్టు టీచర్స్ తో పిల్లల ప్రగతిని వివరించడం జరిగింది... ఇట్టి సమావేశం లో.. ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

# బొల్లారం మున్సిపాలిటీలో జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో

## ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలో షేక్ మూబిన్ ఆధ్వర్యంలో న్యూ మాక్స్ ఫిట్నెస్ యూనిసెక్స్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి జిమ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి, విశిష్ట అతిథి తెలంగాణ రాష్ట్ర బాడీబిల్డింగ్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మిస్టర్ ఇండియా బాడీబిల్డింగ్ మొహమ్మద్ నవాజ్. ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకులు వారిని శాలువా,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బొల్లారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతిరెడ్డి బాలసుబ్రమణ్య రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు కాటారం శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లగూర్ల శ్రీనివాస్ రెడ్డి,తూపల్లి రాజశేఖర్ రెడ్డి,పెద్ద వెంకటయ్య,ఈశ్వర్ రావు,రాజిరెడ్డి,మార్ల గోపి,మధు,ఈశ్వర్ రావు, యూత్ కాంగ్రెస్ కాశిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,మోజేష్,బస్వరాజ్,రవి, జిమ్ సభ్యులు షేక్ వసీమ్, షేక్ మోసిన్,షేక్ ఫహీం,షేక్ అమీర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజాపాలన దరఖాస్తుల స్వీకారణ కార్యక్రమన్ని

## ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ప్రజాపాలనతో ప్రజలు లబ్ధి పొందాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజన్నగారు అన్నారు. గురువారం సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట పట్టణంలోని పాతకేరి ఉషాకిరణ్ యూత్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కౌంటర్లను రాష్ట్ర బీజేపీ పార్టీ నాయకులు 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి రాజన్నగారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ప్రజలకు మేలు చేస్తే స్వాగతిస్తామన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయుత పథకాలు అర్హులందరికీ అందాలన్నారు. అర్హులందరూ తప్పకుండా దరఖాస్తు చేయాలని సూచించారు. ఆరు గ్యారెంటీలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్ని పథకాలు లబ్ధిదారులకు అందజేయాలన్నారు. అధికారులు నిష్పక్షపాతంగా పనిచేయాలని, దరఖాస్తులు నింపడంలో ప్రజలకు సాయం చేయాలని కోరారు. పారదర్శకమైన విధానానికి మద్దతు ఇస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో వాడు ఇంచార్జ్ ఉప్రత్ సలీం, వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, కౌంటర్ సభ్యులు బసవరాజ్, యాదగిరి, శివ, నరేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు ప్రజలు అధిక సంఖ్యలో మున్సిపల్ సిబ్బందికి ఇవ్వడం జరిగింది. అలాగే పిఎంఆర్ యువసేన సభ్యులు రాగం అనిల్, గుణాకర్, వెంకట్, ఆనంద్, టి రాము, హరీష్, అఖిల్, నాగరాజు, పోల ప్రభు, సోమశంకర్, మొదలగు వారు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లీ సోనియమ్మ మాట ఇచ్చింది.కాంగ్రెస్ నెరవేరుస్తుంది

## బొల్లారం మున్సిపల్ లోని పలు వార్డులలో ప్రజాపాలన (6 గ్యారెంటీ ల ) ధరఖాస్తు స్వీకరణ కార్యక్రమం ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ లో ప్రజాపాలన 6 గ్యారెంటీల కార్యక్రమం జోరుగా సాగుతోంది.మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు బీసీ కాలనీ, 5వ వార్డు ఐడిఏ కాలనీలలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియయజేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి,వివిధ వార్డుల కౌన్సిల్లర్లు,మున్సిపల్ సిబ్బంది,వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొనడం జరిగింది.

### ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారికి పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించిన డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్ మరియు రాయికోడ్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎనయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సన్మానించారు మరియు శుభాకాంక్షలు తెలిపిన రాయికోడ్ మండల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎనయ్య మరియు డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్ ప్రభుత్వం ప్రతిష్టాపకంగా చేపట్టిన ప్రజా పాలన నారాయణఖేడ్లో కార్యక్రమం ముగించుకొని నాల్కల్ మండలంలోని బసంపూర్ గ్రామంలో చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి వెళుతున్న తరుణంలో రేజింతల్ సివార్ లో ఉన్న బేతెస్ద పరిశుద్ధాత్మ ప్రార్థన మినిస్ట్రీస్ క్రీస్తు పులిలోంక వ్యవస్థాపకులు డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్ మరియు రాయికోడ్ మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎనయ్య వారికి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈయొక్క కార్యక్రమంలో మాజీ ఎంపీ సురేష్ సెట్కర్ మరియు పలుపురు ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు

# హిట్ అండ్ రన్ నూతన జీఓను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

## బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



జిన్నారం మేజర్ న్యూస్:బాచుపల్లి, బొల్లారం మున్సిపల్ పరిధిలో కేంద్ర ప్రభుత్వం నూతన జీవో ప్రకటించిన సందర్భంగా హిట్ అండ్ రన్ కేసులో ఏడు లక్షల జరిమానా పదేళ్లు జైలుశిక్ష అని జీవో రావడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ఆధ్వర్యంలో బొల్లారం మున్సిపల్ కు వెళ్లే ప్రధాన రహదారి బాచుపల్లి చౌరస్తాలో రెడ్డి మిక్స్, లారీ, డీసీఎం, ట్రక్కు, టాక్సీ, డ్రైవర్ లతో కలిసి ధర్నా చేపట్టారు... అనంతరం రవిసింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే జీవో ను రద్దు చేయాలని లేనిపక్షంలో ఎన్ని రోజులైనా సమ్మెకు కూర్చుంటామని కార్మిక డ్రైవర్ల పక్షాన కార్మిక నాయకుడు రవిసింగ్ ఆవేదన వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్, సుదర్శన్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అయోధ్య రాముడి పూజిత అక్షింతలు గడపగడపకు వితరణ

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య నుండి వచ్చిన అయోధ్య రాముడి పూజిత అక్షింతలు గడపగడపకు వితరణ కార్యక్రమం నేడు చెన్న బసవేశ్వర మందిరం నుండి ప్రారంభమై గడి మైసమ్మ మందిరము మార్వాడి హనుమాన్ మందిరము గుండ 14వ వార్డు అంతట వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంతో రామ నామ స్మరణతో మారు మోగింది. శ్రీ చెన్న బసవేశ్వర మందిరము, శ్రీ గడి మైసమ్మ మందిరనీ కమిటీ సభ్యులు, మహిళా మణులు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు సంక్షేమాన్ని...

## అభివృద్ధిని అందించే బాధ్యత ప్రభుత్వానిదే

### రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



న్యాల్కల్, మేజర్ న్యూస్: ప్రజలకు సంక్షేమాన్ని , అభివృద్ధిని అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం జహీరాబాద్ నియోజకవర్గం, న్యాల్కల్ మండలం బసంత్ పూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నమ్మేది ప్రజాస్వామ్యాన్ని, ప్రజలనని అన్నారు. ప్రభుత్వం ప్రజల సాధక బాధకాలు తెలుసుకొని ,దానికి అనుగుణంగా పథకాలను అర్హులకు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రజలకుసంక్షేమాన్ని , అభివృద్ధిని అందించే బాధ్యత ప్రభుత్వానిదని, ప్రభుత్వమే ప్రజల ముందుకు వచ్చి, ప్రజలతో మమేకమై ప్రజలకు సంబంధించిన ఇబ్బందులను తొలగించడం కోసం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం కలిసి పనిచేసినప్పుడే సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే మహాలక్ష్మి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, పేదవారికి ఆరోగ్య భద్రత ఇవ్వడానికి ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద అందిస్తున్న వైద్య సేవలను ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచి వైద్య సేవలను అందిస్తున్నదని తెలిపారు. అర్హులకు ఆరు గ్యారెంటీల అమలు కోసం ధరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఒక్కొక్క గ్యారెంటీని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. అర్హులైన వారందరు ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగంచేసుకోవాలని కోరారు. గతంలో బసంత్ పూర్ లో 150 ఎకరాలు పేదలకు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి గుర్తు చేశారు. చేసిన వాగ్దానాలను నెరవేర్చుతామని అన్నారు. తెలంగాణ కోసం ప్రాణాలను త్యాగం చేసిన అమరుల కుటుంబానికి ఉద్యోగం ఇప్పించే బాధ్యత, తెలంగాణ కోసం ఉద్యమం చేసిన ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇచ్చి,ఇల్లు కట్టించే బాధ్యత ప్రభుత్వానిదని మంత్రి పేర్కొన్నారు. వారి త్యాగాలను గుర్తించి వారికి న్యాయం చేస్తుందని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని మంత్రి అన్నారు. అనంతరం మంత్రి మహిళల నుండి ధరఖాస్తులను స్వీకరించి రసీదులు అందజేశారు. సభ ప్రారంభమైన వెంటనే అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. మంత్రి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాజీ ఎంపీ సురేష్ షట్కార్, జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు, ఎంపీపీ అంజమ్మ, జడ్పిటిసి స్వప్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు , పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాద సంఘటన పై కేసు నమోదు..

బెజ్జంకి, సూర్యన్యూస్: మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామ స్టేజ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై కేసు నమోదైనట్లు ఎస్ఐ నరేందర్ రెడ్డి మంగళవారం తెలిపారు.రోడ్డు ప్రమాద సంఘటనపై వివరాల్లోకి వెళితే.చీలాపూర్ గ్రామానికి చెందిన తోట సంపత్ (34)కరీంనగర్ నుండి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వస్తుండగా ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ముత్తన్నపేట గ్రామ స్టేజ్ వద్ద ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి.బాధితుడిని మెరుగైన చికిత్స కోసం సిద్దిపేట ప్రయివేట్ ఆస్పత్రికి గ్రామస్తులు తరలించారు.రోడ్డు ప్రమాద సంఘటనపై తోట సంపత్ బార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ



నంగునూరు మండలం నర్మెటలో క్యాలెండర్ నో ఆవిష్కరిస్తున్న ఎంఈఓ దేశి రెడ్డి..

మేజర్ న్యూస్, నంగునూర్: విద్యారంగ సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చేస్తున్న కృషి అభినందనీయమని నంగునూరు మండల విద్యాధికారి శ్రీ తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. నూతన సంవత్సర క్యాలెండర్ నర్మెట్ట ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల శాఖ అధ్యక్షులు పయ్యావుల జైపాల్ యాదవ్, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గడీల శ్రీకాంత్ , జిల్లా కార్యదర్శి కత్తుల రామిరెడ్డి, మన్మోహన్ రెడ్డి ,జనార్దన్ రెడ్డి,కల్లాటి శ్రీనివాస్, బొజ్జ చంద్రకాంత్, వెంకటేష్, నరేందర్, రాములు ,లక్ష్మి నర్సయ్యతదితరులు పాల్గొన్నారు.

# స్వేరోస్ అధ్వర్యంలో సురేష్ కుమార్‌కు సన్మానం.



బెజ్జంకి, సూర్యన్యూస్: మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ వద్ద స్వేరోస్ అధ్వర్యంలో మంగళవారం స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమాకమైన బొర్ర సురేశ్ కుమార్ ను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షుడు బోనగిరి ప్రభాకర్,స్వేరోస్ జిల్లా నాయకులు ఉప్పులేటీ బాబు,చిలుముల మోహన్,వార్డ్ సభ్యుడు లింగాల శ్రీనివాస్,ప్రజా సంఘాల నాయకులు చింతకింది పర్శరాములు,వడ్లూరీ పర్శరాం,రామ చంద్రం,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన సభల్లో దరఖాస్తుల

: సర్పంచ్ శ్రీలత, మండల వైస్ ఎంపీపీ శరణ్య



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి యావపూర్ గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలకు ప్రజలనుంచి మంచి స్పందన కనిపించింది. రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం కార్యక్రమం కింద అమలు చేయనున్న ఆరు గ్యారంటీ పథకాల లబ్ధి పొందడానికి సభలకు దరఖాస్తులు వెల్లువలాగా వచ్చాయి.అధికారులు అందజేసిన ప్రత్యేక ఫార్మాట్ లను నింపి సభలకు తీసుకురావడంతో సభలు సందడిగా కనిపించాయి. తహసీల్దారు విజయలక్ష్మి అధ్వర్యంలో గుండ్రెడ్డిపల్లి లో జరిగిన సభలో హెల్ప్ డెస్క్ తో పాటు దరఖాస్తుల స్వీకరణ కు ఆరు కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి శరణ్య భాస్కర్ రెడ్డి,గ్రామ సర్పంచి శ్రీలత రాజిరెడ్డి,ఉప సర్పంచి కృష్ణ, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.అదే విధంగా యావాపూర్ లో గ్రామ సర్పంచి శేరి నర్సింహా రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో ప్రజలు దరఖాస్తులను ఇవ్వడానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ తో పాటు ఎంపీటీసీ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పెద్ద శంకరంపేట మండలంలో వికసిత్ భారత్ సమావేశాలు

పెద్ద శంకరంపేట మండల బిజెపి అద్యక్షులు కోణం విట్టల్.



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : జనవరి మూడవ తేదీ నుండి 16వ తేదీ వరకు పెద్ద శంకరంపేట మండలంలో వికసిత్ భారత్ సమావేశాలు నిర్వహించినునట్లు పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్ పేర్కొన్నారు... మంగళవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలు గ్రామీణ స్థాయిలో ప్రజలకు ఎంతవరకు చేరుకున్నాయో తెలుసుకోవడం జరుగుతుందన్నారు.. మిగిలిన కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు కూడా పాల్గొంటారని వివరించారు.. ఈ కార్యక్రమాలకు నోడల్ అధికారులుగా ఎస్బిఐ.. యూనియన్.. ఏపీజీవీబీల బ్యాంకుల మేనేజర్లు ప్రదీప్ కుమార్ కృష్ణ రచనా కుమారి లు వ్యవహరిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మండల శ్రావణ్ కుమార్.. బుగుడాల కృష్ణ.. మంగలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

10వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల రేఖా ప్రవీణ్



అందోల్ మేజర్ న్యూస్ : పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల రేఖా ప్రవీణ్ అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. ప్రజలు ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరు గ్యారంటీలకు సనీబంధించిన దరఖాస్తు ఫారాలను వార్డు ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగరాజ్, దుర్గేష్ లతోపాటు అధికారులు పాల్గొన్నారు.

# మైనింగ్ ఏడీకీ వినతి పత్రం అందజేత..

బెజ్జంకి, సూర్యన్యూస్: మండలంలోని గాగీల్లాపూర్ గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగు నుండి అక్రమంగా సాగుతున్న ఇసుక దోపిడిని అరికట్టాలని మైనింగ్ శాఖ ఏడీ,ప్రత్యేకాధికారి రాఘవ రెడ్డికి పంచాయతీ పాలకవర్గం సభ్యులు ప్రజాపాలన వేదికపై వినతిపత్రమందజేశారు.మండలంలోని అధికారులు విధుల్లో అలసత్వం వహించడం వల్లే ప్రకృతి ప్రసాదించిన ఇసుక సంపదను అక్రమ రవాణదారులు రాత్రింబవళ్లు కొల్లగొడుతున్నారని ఇప్పటికైనా ఇసుక రవాణను అరికట్టాలని లేనిపక్షంలో అధికారుల తీరుపై నిరసనలు చేపడుతామని పంచాయతీ పాలకవర్గం సభ్యులు హెచ్చరించారు.

## శ్రీజగన్నాథ్ ద్వార్ మఠ్‌లో రెండో రోజున నిర్వహించిన శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన యజ్ఞం కార్యక్రమంకు విశేషస్పందన





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబేగంబజార్ ధర్తీమాత దేవాలయం మార్వాడి హిందీ విద్యాలయం ప్రక్కనగల చారిత్రాత్మకమైన శ్రీజగన్నాథ్ ద్వార్ మఠ్ ఖాకీ అఖాడా ప్రాంగణంలో మఠం నిర్వాహకులు శ్రీశ్రీ 108 శ్రీమహంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకి మహరాజ్ ఆధ్వర్యంలో జనవరి 1వ తేదినుంచి జనవరి,7వ తేదివరకు నిర్వహించే "అమృత్ మహోత్సవ్ - శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన మహయజ్ఞం" రెండో రోజు ప్రవచనాల బోధన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాధే కృష్ణ-రాధే కృష్ణ....రాధే రాధే....అనే నామస్మరణతో ఈ ప్రాంగణం దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా మఠం ప్రాంగణంలో మఠం నిర్వాహకులు శ్రీశ్రీ 108 శ్రీమహంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకి మహరాజ్‌గారి ప్రియ శిష్యులు బాల్‌యోగి బ్రహ్మర్షి అమృతదాస్ ఖాకీజీ మహరాజ్ చేత శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన మహయజ్ఞం కార్యక్రమం మధ్యాహ్నాం 3.00 గంటలనుంచి సాయంత్రం 7.15 నిమిషాల వరకు అత్యంత వైభవంగా జరిగింది. బాల్‌యోగి బ్రహ్మర్షి అమృతదాస్ ఖాకీజీ మహరాజ్ శుక్రాదేవ్ గోస్వామిజీ,పరిక్షిత్ మహరాజ్ జన్మ వృత్తాంతం కథ మహత్యం ప్రవచనాల గురించి భక్తులందరికి ఎంతో వివరంగా వివరించి,వారిని భక్తి,అధ్యాత్మికంలోకి మునిగేవిధంగా వివరించి,భక్తుల ఆదరణను చూరగొన్నారు. ఈ భాగవత్ కథా జ్ఞాన మహాయజ్ఞంలో మహిళలు ఎంతో భక్తిలో మునిగిపోయి,ఆనందోత్సవంతో నృత్యంచేసి,భక్తిలో మునిగిపోయారు. ఈ ఈ జ్ఞాన మహాయజ్ఞం కార్యక్రమంకు విచ్చేసిన భక్తులు శ్రీమద్ భాగవత్ కథను ఎంతో శ్రద్ధగా,భక్తితో తిలకించి,తమ జన్మను ధన్యం చేసుకున్నారు. అనంతరం భక్తులందరికి ప్రసాద వితరణ,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## సురజ్ గార్డెన్‌లో అయ్యప్పస్వామి నామస్మరణతో దద్దరిల్లిన మహాపడి పూజ కార్యక్రమం





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఆసిఫ్‌నగర్ జీర్రా ప్రధాన రోడ్డులోగల సూరజ్ గార్డెన్‌లో శ్రీధర్మా శాస్త్రా అయ్యప్ప భక్త సమాజం గురుస్వామి మల్లేపూల విద్యాసాగర్ ఆధ్వర్యంలో 38వ మహా మండల పడి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా సోమవారం మధ్యాహ్నాం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ వేదికను ఏర్పాటు అయ్యప్పస్వామి మహాపడిని విభిన్న రకాల పూజలతో అందంగా ముస్తాబు చేశారు. ఉదయం శ్రీగణపతి హోమం, అనంతరం ఆసిఫ్‌నగర్‌లోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంనుంచి భక్తులతోకల్సి సామూహికంగా పల్లకి సేవను పురవీధులగుండా తీసుకె ళ్ళి,ఈ పల్లకి సేవా ఊరేగింపు సురజ్ గార్డెన్‌కు చేరుకుంది. అనంతరం శ్రీఅయ్యప్పస్వామి మహా పడి పూజ కార్యక్రమం భక్తి,భజన గీతాలతో ఘనంగా ప్రారంభం అయింది. అనంతరం అయ్యప్పస్వామికి ప్రత్యేకంగా తయారు చేసిన విభిన్న రకాల ప్రసాదంను సమర్పించి, 18 మెట్లమీద ఉంచిన పడిని వెలిగించి,హారతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గురుస్వామి మల్లేపూల విద్యాసాగర్ స్వామి మాట్లాడుతూ ప్రతి ఏటా సురజ్ గార్డెన్‌లో సమిష్టిగా అయ్యప్పస్వాములు,సివిల్ స్వాములు,దాతల సహకారంతో భారీ ఏత్తున మండల మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,ఈసారి 38వ మండల మహా పడిపూజ కార్యక్రమాన్నికూడ పెద్ద ఏత్తున నిర్వహించామని ఆయన చెప్పారు. మండల మహాపడి పూజ కార్యక్రమాన్ని సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు,పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు,వారందరికి అయ్యప్పస్వామి కృప,ఆశీర్వదం పుష్కలంగా లభించాలని అయ్యప్పస్వామిని ప్రార్ధిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వాములకు,సివిల్ స్వాములకు తీర్థ,ప్రసాదాలతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామి సాయి స్వామి,మహేష్ స్వామి,సంజు స్వామి,జ్ఞానేశ్వర్ స్వామి,సుధాకర్ స్వామితోపాటు పెద్ద సంఖ్యలో అయ్యప్పస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## సలాసర్ టెక్నో ఇంజనీరింగ్ లిమిటెడ్. బోర్డు 4:1 నిష్పత్తిలో బోనస్ ఇష్యును ఆమోదించింది



సోమాజిగూడ/మేజర్ న్యూస్: సలాసర్ టెక్నో ఇంజినీరింగ్ లిమిటెడ్ భారీ మరియు భారీ ఉక్కు నిర్మాణాల తయారీలో నిమగ్నమై ఉంది మరియు టెలికాం, పవర్, రైల్వేలు మరియు ఇతరాలతో సహా విభిన్న శ్రేణి పరిశ్రమలకు అనుకూలీకరించిన ఉక్కు నిర్మాణాలు మరియు పరిష్కారాలను అందించడానికి బోర్డు సిఫార్సు చేసినట్లు ప్రకటించింది. 4:1 నిష్పత్తిలో బోనస్ షేర్ల జారీ, అంటే 4 కొత్త పూర్తిగా చెల్లించిన బోనస్ ఈక్విటీ షేర్లో రూ.1 ప్రతిదానికీ1 ప్రస్తుతం ఉన్నటువంటి రూ. షేర్హోల్డర్లు మరియు ఇతర చట్టబద్ధమైన ఆమోదాలకు లోబడి, రికార్డ్ తేదీ నాటికి కంపెనీ సభ్యులచే ప్రతి ఒక్కటి కలిగి ఉంటుంది. దీని కోసం రికార్డ్ తేదీ ప్రకటించబడుతుంది మరియు విడివిడిగా ఎక్స్ఛేంజీలకు తెలియజేయబడుతుంది.అంతకుముందు, కంపెనీకి కాంట్రాక్టు లభించింది, దీని విలువ రూ. 3,640 మిలియన్లు. ఒప్పందం టర్న్కీ మోడ్లో నష్టాన్ని తగ్గించే పనిని అమలు చేయడంపై దృష్టి పెడుతుంది. కాంట్రాక్ట్ కంపెనీకి ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, తమిళనాడులోని ఈరోడ్ జిల్లాలో పవర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ను మెరుగుపరచడం లక్ష్యంగా పని యొక్క సమగ్ర పరిధిని కలిగి ఉంది. కాంట్రాక్టు ప్రకారం, ఫెడర్ విభజన, హై వోల్టేజ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్, డబుల్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ను వేరు చేయడం మరియు 33 కే .వి లైన్ల పెంపుదల యొక్క సరఫరా, ఎరెక్షన్ మరియు ఇన్స్టాలేషన్ను స్టీల్ అప్పగించింది. పై కాంట్రాక్ట్ ఆర్డర్ పుస్తకాన్ని మరింత బలపరుస్తుంది మరియు 36 నెలల్లోపు పూర్తి అవుతుందని అంచనా వేయబడింది, ఇది హీతీ ఈ.బి.డి.ఐ. టీ మార్జిన్లను అందిస్తుంది.ఆర్డర్ విజయంపై వ్యాఖ్యానిస్తూ, స్టీల్ యొక్క మేనేజ్మెంట్ బృా ఎందం ఇలా చెప్పింది: అత్యాధునిక మౌలిక సదుపాయాల పరిష్కారాలను అందించడంలో మా సామర్థ్యాలను మరియు సామర్థ్యాలకు మా నిబద్ధతను నొక్కిచెప్పే ఒక ముఖ్యమైన విజయాన్ని ప్రకటించినందుకు మేము సంతోషిస్తున్నాము. స్టీల్ విలువ కలిగిన స్మారక ఒప్పందాన్ని రూ. తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ నుండి 3,640 మిలియన్లు. టర్న్కీ మోడ్లో నష్టాన్ని తగ్గించే పనిని అమలు చేయడంపై ఒప్పందం దృష్టి పెడుతుంది. మేము ప్రాజెక్ట్ యొక్క డిజైన్ మరియు ఇంజనీరింగ్ నుండి తయారీ, టెస్టింగ్, సరఫరా, ఎరక్షన్ మరియు ఫెడర్ సెగ్రిగేషన్, హై వోల్టేజ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్, డబుల్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ను వేరు చేయడం మరియు 33 లైన్ల పెంపుదల వంటి ప్రతి అంశాన్ని నిర్వహిస్తాము. ప్రాజెక్ట్ వరుస దశల్లో అమలు చేయబడుతుంది.







నూతన సంవత్సర సందర్భంగా జి హెచ్ ఎం సి ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి నీ కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఉన్నతాధికారులు.(హైదరాబాద్ మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి)



ముషీరాబాద్ నియోజకవర్గంలోని రాంనగర్ డివిజన్ బాగ్లింగంపల్లిలోని సుందరయ్య పార్క్ లో సుందరయ్య పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా వివేక్ ఎన్నికైనందున ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముషీరాబాద్ శాసనసభ్యులు శ్రీ ముఠాగోపాల్ , స్థానిక కార్పొరేటర్ రవి చారి, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ, స్థానిక డివిజన్ కార్యదర్శి దామోదర్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బబ్లు, నాగభూషణ్ గౌడ్, రమేష్ రెడ్డి, సిరిగిరి కిరణ్, వెంకటస్వామి గౌడ్, సంతోష్, రాజేందప్రస్రాద్, కూరగాయల శ్రీనివాస్, శైలజ, వాకర్స్ క్లబ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.ముషీరాబాద్ మేజర్ న్యూస్



అయోధ్య శ్రీరామ మందిరంలో ప్రాణప్రతిష్ట పూజిత అక్షింతల ఊరేగింపు మహోత్సవంలో గాంధినగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఎ.పావని వినయ్ కుమార్ పాల్గొన్నారు.బిజెవైఎం నగర మాజీ అధ్యక్షులు శ్రీ ఎ.వినయ్ కుమార్ సంఘ పరివార మరియు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ ఇంటింటికీ అయోధ్య శ్రీ రాములవారి ప్రాణప్రతిష్ట పూజిత అక్షింతలను అందచేశారు.మొదట ఆర్ టి సి క్రాస్ రోడ్స్ లోనీ శ్రీ లక్ష్మి గణపతి దేవాలయాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పవిత్రమైన శ్రీ రాముని అక్షింతల ఊరేగింపు ప్రారంభించారు. ప్రతి చోట గొప్ప స్పందన లభించిందని,ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో,ప్రతి గడప నుండి హారతులతో శ్రీ రాముని అక్షింతలకు స్వాగతం పలికారు.ముషీరాబాద్ మేజర్ న్యూస్

## టిపిపిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కార్వాన్ కాంగ్రెస్ పార్టీ నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని టి.పి.సి.సి. వర్కింగ్ ప్రెసిడెంట్ బి. మహేష్‌కుమార్‌గౌడ్‌ను కార్వాన్ నియోజకవర్గంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు కురకల కృష్ణ,చంటి బాబు,ఆకుల చంద్రశేఖర్,అబ్దుల్ హమీద్, రాంకుమార్ , ప్రేమ్‌కిశోర్ , నరహరి,సియాజ్,శ్రీకాంత్ ,అలీలు మర్యాద పూర్వకంగా కల్సి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు.

# నేడు రవీంద్రభారతిలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి ఉత్సవాలు

## సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ చైర్మన్ మీన గోపి బోయ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :సావిత్రిబాయి పూలే 193 వ జయంతి ఉత్సవాలను రవీంద్రభారతిలో బుధవారం మధ్యాహ్నం 1 : 00 గంటలకు వేడుకగా జరుపుతున్నామని సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ చైర్మన్ మీనా గోపి బోయ, బీసీ నాయకులు ఆళ్ల రామకృష్ణ,గోత్రల కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ తిపిరిశెట్టి పేర్కొన్నారు. ఈ మేరకు బషీర్బాగులోని దేశోద్ధారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫౌండేషన్ సీఈవో పరమేశ్వరి, బేడ బుడిగ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు గగనం వెంకటస్వామి, తెలంగాణ ఆరెకటిక సంఘం అధ్యక్షులు సురేందర్ జి ,ఫౌండేషన్ సభ్యులు కోనేరు జైహింద్, వెంకట శివరామకృష్ణ, పెంటయ్యలతో కలిసి వారు మాట్లాడారు... ఈ సందర్భంగా జయంతి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ జయంతి ఉత్సవాలలో సమాజానికి సేవ చేసిన వ్యక్తులకు సావిత్రిబాయి పూలే అంతర్జాతీయ ఐకాన్ అవార్డులను ప్రధానం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన బీసీ ఎమ్మెల్యేలు, మంత్రులకు సన్మానం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తే చూడాలని ఉందని పేర్కొన్నారు. సావిత్రిబాయి జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం గా జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నూతన తెలంగాణ రాష్ట్రంలో సావిత్రిబాయి పేరిట స్తూపం, వేదిక లేకపోవడం బీసీ కుటుంబ సభ్యులకు బాధాకరంగా ఉందని ఆవేదన చెందారు. చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లను స్వాగతిస్తున్న తాము, రాష్ట్రంలో సావిత్రిబాయి పేరిట భవనాన్ని కూడా నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ జయంతి ఉత్సవాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ చెందిన విద్యార్థి కిరణ్ కుమార్ రాసిన సావిత్రి భాయ్ పూలే జీవిత చరిత్ర పుస్తకాన్ని అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించనున్నామని వెల్లడించారు. రవీంద్రభారతిలో జరుగుతున్న ఈ వేడుకలలో బీసీలంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సావిత్రిబాయి జన్మ దినోత్సవాన్ని పండుగల బీసీలంతా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.



వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ని మంగళవారం తన నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో గల సమస్యల మీద వినతి పత్రం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు తదితరులు పాల్గొన్నారు.కాప్రా,మేజర్ న్యూస్ :



చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీలో 6 వీధులల్లో 700 మీటర్ల తో వేసిన సీసీ రోడ్డు పనులను మంగళవారం స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ పరిశీలించారు. ఈ సంధర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...అన్ని నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మాణం చేపట్టామని, రోడ్డుకు క్యూరింగ్ పూర్తి చేసిన తర్వాతే వాడుకోవాలని కాలనీ వాసులకు సూచించారు.కాప్రా,మేజర్ న్యూస్ :

# సైబరాబాద్ కమిషనరేట్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు...

## పోలీస్ ఉన్నతాధికారులకు,సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీపీ అవినాష్ మహంతి

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సైబరాబాద్ పోలీసు కమీషనర్ అవినాష్ మహంతి మంగళవారం సైబరాబాద్ పోలీసు సిబ్బందితో కలిసి సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ ఆవరణ లో కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేడుకల్లో సైబరాబాద్ లిమిట్స్ లో ఎలాంటి అపశ్రుతులు జరగకుండా జి రో యాక్సిడెంట్ డే గా నిలిచిందన్నారు.మానవ వనరులు, ఇతర వనరులను పూర్తి స్థాయిలో ప్రజా సేవకు ఉపయోగించాలన్నారు. ఉద్యోగులు తాము నిర్వర్తిస్తున్న విధుల పట్ల పూర్తి నిబద్ధత, అంకిత భావం కలిగి ఉండాలన్నారు. జూనియర్ అసిస్టెంట్ స్థాయి నుండి ఎస్పి ర్యాంక్ అధికారి వరకు అందరూ తమ విధుల ప్రాముఖ్యతను గుర్తించి శ్రద్ధ, అంకిత భావంతో పని చేయాలన్నారు.ఈ వేడుకల్లో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ నారాయణ్ నాయక్, ఐపీఎస్. బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, ఐపీఎస్., శంషాబాద్ డీసీపీ నారాయణ రెడ్డి, ఐపీఎస్., రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి, మేడ్చల్ డీసీపీ శబరీష్, ఐపీఎస్., డీసీపీ అడ్మిన్ రవి చందన్ రెడ్డి, రాజేంద్రనగర్ ఏడీసీపీ ర్మ్మి పెరుమాళ్, ఐపీఎస్.,



మాదాపూర్ ఏడీసీపీ నంద్యాల నరసింహ రెడ్డి, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సిఎస్డబ్ల్యు ఏడీసీపీ శ్రీనివాస్ రావు, ఇతర ఏడీసీపీలు, ఏసీపీలు, సీఏఓ అకౌంట్స్ చంద్రకళ, సీఏఓ అడ్మిన్ గీత, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు, సెక్షన్ల సిబ్బంది, పోలీసు సిబ్బంది మినిస్టీరియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిభాయి పూలే వుమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ఇండస్ట్రీఆధ్వర్యం లో సావిత్రిబాయి పూలే 193జయంతి నీ రవీంద్ర భారతి లో ఘనంగా నిర్వహించారు.స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి అనసూయ సీతక్క జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను నిర్వహించారు.కాప్రా,మేజర్ న్యూస్ :

# సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలాగా పని చేయాలి

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రకటించిన 5 గ్యారంటీ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మాదాపూర్ డివిజన్ ఆదిత్య నగర్ లో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. జనవరి 6 వరకు కేంద్రాలలో ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలను సంబందించిన అన్ని రకాల ఫార్మలు అందుబాటులో ఉంచి,వాటికీ సంబందించిన అధికారులు,మా సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారని,ప్రజలందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ ప్రజా పాలన దరఖాస్తులో మహాలక్ష్మి, రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,గృహ జ్యోతి, చేయూత గ్యారంటీల లబ్దికొరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల రూ.2500 ఆర్థిక సహాయం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇల్లు లేనివారికి ఇంటి స్థలం,5 లక్షల రూపాయల సహాయం ,ఉద్యమకారులు,అమరవీరుల కుటుంబాలకు 250 చదరపుగజాల ఇంటి స్థలం,గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్,చేయూత పథకం కింద నెలకు 4000 రూపాయల పింఛన్ దివ్యాంగులకు 6000 రూపాయల పింఛన లబ్దికొరకు అప్లై చేసుకోవచ్చు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హమీద్,నియోజకవర్గ నాయకులు మహిపాల్ యాదవ్,డివిజన్ నాయకులు రహీం,మునఫ్ ఖాన్,ఖాజా,ఫైజల్, అంజద్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నిర్వహించుచున్న ప్రజా పాలన పథకాలు సమర్పించు కేంద్రాలను బాగ్ అంబర్పేట్ డివిజన్లోని శ్రీనివాస నగర్ కమ్యూనిటీ హాల్లో పరిశీలిస్తున్న బిజెపి నాయకులు శ్రీ .కృష్ణ యాదవ్ గారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చుక్క జగన్ బిజెపి ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చిని రమేష్ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి డి వెంకటేష్ డివిజన్ ప్రధాన కార్యదర్శి .భాస్కర్ పరమేష్ యాదవ్,రామ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఫిట్నెస్ అవార్డులు అందుకున్న చిలకలగూడా కానిస్టేబుల్ కోట సైదులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కోట సైదుల్ చిలకల గూడా పోలీస్‌స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ఫిట్నెస్ విషయంలో హైదరాబాద్ రన్నర్స్ పోటీలో పాల్గొంటూ 2023 సిపి సివి ఆనంద్ సార్ ఫిట్ కాప్ అప్రిషియేషన్ అవార్డు తీసుకున్నారు. డిసెంబర్ 16న జివిఆర్ ఎయిర్పోర్ట్ రన్ 10 కి.మీ. మరియు డిసెంబర్ 31 ఎల్బీనగర్ ఆఫ్ మారథాన్ 21 కి.మీ. రెండు మెడల్స్ సాధిచడం జరిగిందని తెలిపారు. చిలకలగూడా సీఐ ఇన్స్పెక్టర్ మట్టమ రాజు మరియు చిలకలగూడా ఏసీపీ జైపాల్ రెడ్డి తోటి సిబ్బంది అభినందనలు తెలిపారు.

# పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కృషి : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కృషి చేస్తానని, రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్క కుటుంబంలో ప్రతీ ఒక్కరికీ 2024లో దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని కోరుకుంటున్నట్లు మాజీ ఎమ్మెల్యే కోన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ కాపు సంఘం నాయకులు, హెచ్ఎంటి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, పలువురు బీజేపీ నాయకులు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిత్తారమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఈ ఏడాది ప్రజల కోరికలు, సరికొత్త లక్ష్యాలు నెరవేరాలని ఆకాంక్షించారు.

# అర్హత ఉన్నవారందరూ ధరఖాస్తు చేసుకోవాలి

## : మున్సిపల్ కౌన్సిలర్ చిట్టిబాబు



అందోల్ మేజర్ న్యూస్ : ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆకుల సత్యనారాయణ కోరారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేయడం కోసం ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. నెల రోజుల వ్యవధిలోనే ఆరు గ్యారెంటీ అమలు దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.ప్రజల దగ్గరికే వెళ్లి దరఖాస్తులు స్వీకరించడం కాంగ్రెస్ ప్రభుత్వం దార్శనికతకు నిదర్శనం అన్నారు.అర్హత ఉన్నవారందరూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- పార్టీలు, రాజకీయాలకు అతీతంగా 6 గ్యారంటీల అమలు.
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; పార్టీలు,రాజకీయాల కతీతంగాప్రభుత్వం అర్హులందరికీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.నారాయణఖేడ్ పురపాలక సంఘం ఎనిమిదవ వార్డులో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి మంత్రి హాజరై మాట్లాడుతూ,పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, ప్రజల ముంగిటికే ప్రభుత్వం వచ్చి,ప్రజల అవసరాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తుందని అన్నారు. రాబోయే రోజులలో ఆ పనులు చేయాలని ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఆరు గ్యారెంటీలలో పేదలకు సంబంధించిన ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మిగిలిన నాలుగు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని, రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రజల పక్షాన, ప్రజల కోసం పనిచేస్తుందని అన్నారు. చెప్పిన మాట తప్పకుండా నిలబెట్టుకుంటామని, ప్రతిపక్షాలు ఆశ్చర్యపోయేలా చేసి చూపిస్తామని పేర్కొన్నారు.నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, పేదలకు న్యాయం జరిగేలా పనిచేస్తుందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. నారాయణఖేడ్ లో త్రాగునీటి సమస్య ఉందని, అదేవిధంగా 8వ వార్డులో స్మశాన వాటిక ఇబ్బంది ఉందని, ఇంటి పన్ను ఎక్కువగా ఉందని, టాక్స్ తగ్గించే విధంగా,ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాజీ ఎంపీ సురేష్ షట్కార్, ఇతర ప్రజాప్రతినిధులు,ఆయా అధికారులు, మున్సిపల్ చైర్పర్సన్, మున్సిపల్ కమిషనర్, రెవిన్యూ డివిజనల్ అధికారి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, వార్డు కౌన్సిలర్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజం

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తట్టు నారాయణ



జహీరాబాద్ మేజర్ న్యూస్ : మండలంలోని లచ్చ నాయక్ తాండ గ్రామ పంచాయతీ లో జై సేవ లాల్ గ్రామ స్థాయి టెన్నిస్ బాల్ టోర్నమెంట్ గెలిచిన వారికి గతం ఉంటుందని, ఓడిన వారికి భవిషత్తు ఉంటుందని తట్టు నారాయణ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. మండల పరిధిలోని అనేగుంట గ్రామ పరిదిలో మంగళవారం శ్రీ సేవాలాల్ క్రికెట్ టౌర్నమెంట్ లో భాగంగా జరిగిన ఫైనల్ పోటీల్లో పట్లూర్ తండా సిసి జట్టు, లచ్చనాయక్ సిసి మధ్య జరిగిన పోటీలో జరగగా పట్లూర్ తండా సిసి జట్టు విజేతగా అవతరించింది. మొదటగా బ్యాటింగ్ చేసిన అహేమద్ సిసి జట్టు 10 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 57 పరుగులు చేయగా రెండవ ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ చేసిన హన్నాన్ సిసి జట్టు 5.5 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 63 పరుగులు చేసి శ్రీ సేవాలాల్ క్రిక్రెట్ టౌర్నమెంట్ విజేతగా పట్లూర్ తండా సిసి జట్టు నిలిచింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అల్రౌండర్ మున్నకు లభించగా, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ స్టార్ ఆల్ రౌండర్ విజయ్ కు అందజేశారు. ఈ సందర్భంగా తట్టు నారాయణ, విశ్వనాథ్ మాట్లాడుతూ క్రికెట్ స్ఫూర్తిదాయకమైన ఆట అని, ఇక్కడ అంకితభావం, క్రమశిక్షణతో క్రీడల్లో పాల్గొన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని నియోజకవర్గంలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. టౌర్ని విజేత పట్లూరు తండా సిసి జట్టుకు రూ. 35 వేలతో పాటు ట్రోఫీని తట్టు విశ్వనాథ్ యాదవ్ ఇవ్వగా, రన్నర్ జట్టు లచ్చనాయక్ తండా సిసి జట్టుకు రూ. 21 1వేలతో పాటు ట్రోఫీని మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తట్టు నారాయణ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధన్ సింగ్, మాజీ సర్పంచ్ జగదీశ్వర్, ఉప సర్పంచ్ తారసింగ్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు విజయ్ రాథోడ్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు గొల్ల జగన్నాథం, గంట శ్రీనివాస్, తాలూకా గొల్ల కురుమ యాదవ యువజన సంఘం అధ్యక్షుడు రాజా రమేష్,తట్టు సాయి, నకుల్ చవాన్, రమేష్ , అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరులు, తెలంగాణా ఉద్యమకారులకు అండగా ఉంటాం.

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారులకు, ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం జహీరాబాద్ నియోజకవర్గం, న్యాల్కల్ మండలం బసంత్ పూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నమ్మేది ప్రజాస్వామ్యాన్ని, ప్రజలనని అన్నారు. ప్రభుత్వం ప్రజల సాధక బాధకాలు తెలుసుకొని ,దానికి అనుగుణంగా పథకాలను అర్హులకు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రజలకుసంక్షేమాన్ని ,అభివృద్ధిని అందించే బాధ్యత ప్రభుత్వానిదని, ప్రభుత్వమే ప్రజల ముందుకు వచ్చి, ప్రజలతో మమేకమై ప్రజలకు సంబంధించిన ఇబ్బందులను తొలగించడం కోసం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం కలిసి పనిచేసినప్పుడే సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే మహాలక్ష్మి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని,పేదవారికి ఆరోగ్య భద్రత ఇవ్వడానికి ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద అందిస్తున్న వైద్య సేవలను ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచి వైద్య సేవలను అందిస్తున్నదని తెలిపారు. అర్హులకు ఆరు గ్యారెంటీల అమలు కోసం ధరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఒక్కొక్క గ్యారెంటీని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. అర్హులైన వారందరు ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగంచేసుకోవాలని కోరారు. గతంలో బసంత్ పూర్ లో 150 ఎకరాలు పేదలకు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి గుర్తు చేశారు. చేసిన వాగ్దానాలను నెరవేర్చుతామని అన్నారు.తెలంగాణ కోసం ప్రాణాలను త్యాగం చేసిన అమరుల కుటుంబానికి ఉద్యోగం ఇప్పించే బాధ్యత, తెలంగాణ కోసం ఉద్యమం చేసిన ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇచ్చి,ఇల్లు కట్టించే బాధ్యత ప్రభుత్వానిదని మంత్రి పేర్కొన్నారు. వారి త్యాగాలను గుర్తించి వారికి న్యాయం చేస్తుందని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని మంత్రి అన్నారు.అనంతరం మంత్రి మహిళల నుండి ధరఖాస్తులను స్వీకరించి రసీదులు అందజేశారు.సభ ప్రారంభమైన వెంటనే అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు.మంత్రి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాజీ ఎంపీ సురేష్ షట్కార్, జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావ్,డి సి ఓ.డి.ఎస్.పి,ఆయా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారి , తహసిల్దార్, ఎంపీడీవో, గ్రామ సర్పంచ్, ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# చాలికి హైస్కూల్ అభివృద్ధికి విరాళం



న్యాల్కల్, మేజర్ న్యూస్ : మండలంలోని చాల్కి జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ కు మంగళవారం నాడు మండల పరిధిలోని చాల్కి గ్రామానికి చెందిన (శ్రీ సాయిబాబా ఫర్టిలైజర్ షాపు యజమాని)
అశోక్ తనవంతుగా రూ. 11వేల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ సర్కారు బడిలోని మెరుగైన విద్య ఉంటుందని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. తరగతి గదుల్లో ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను శ్రద్ధగా విని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అంతకుముందు హైస్కూల్ కు విరాళాన్ని అందించిన అశోక్ను పాఠశాల అధ్యాపక బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మీనా, ఉపాధ్యాయులు సాయిలు, విశాల, ఫయాజ్, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ మెట్రిక్ మరియు ప్రీ మెట్రిక్ ఉపకారవేతనాలకు దరఖాస్తు

సంగారెడ్డి మేజన్ న్యూస్ ప్రతినిధి ; 2023-24 విద్యా సంవత్సరానికి గాను జిల్లా లోని వివిధ పాఠశాలలు (ప్రభుత్వ, మున్సిపల్ మరియు ఎయిడెడ్) విద్యార్థులు ఎస్సీ - ఎస్టి ప్రీ మెట్రిక్ ఉపకారవేతనానికి దరఖాస్తు చేసుకోవలేను. ఇందుకోసం కావలసిన ధృవ పత్రాలు. కులము, ఆదాయము, బ్యాంక్ పాస్ బుక్ పుస్తకం ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు మరియు బోనాఫైడ్ సర్టిఫికెట్స్ పైన తెలిపిన దృవ పత్రాలు నూతనంగా దరఖాస్తు చేయు వారికి మాత్రమే అనగా 5 వ తరగతి - ఆపై ఇతర తరగతులలో గల నూతన విద్యార్థులకు,ఒక వేళ విధ్యార్థులు రెన్యువల్ చేయువారు కేవలం బోనాఫైడ్ సర్టిఫికెట్స్ మాత్రమే స్కాన్ చేసి దరఖాస్తు చేసుకోవచ్చు దరఖాస్తు చేసిన తరువాత సంబంధిత విధ్యార్థుల దరఖాస్తు ఫారం - జతచేయవలసిన ధృవ పాత్రలతో ప్రదానోపాధ్యాయుని సంతకంతో సంబంధిత సంక్షేమ శాఖ జిల్లాకార్యాలయాలకు హార్డ్ కపిలను పంపించవలసి ఉంటుంది. ఈఉపకార వేతనం కొరకు 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల ఎస్సీ .ఎస్టీ విద్యార్థులు అర్హులు ఉపాధ్యాయులు - ప్రదానోపాధ్యాయులు ఈ విషయాన్ని గమనించి 31 జనవరి 2024 లోపు దరఖాస్తు చేయించగలరు. అదే విదంగా 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పోస్ట్ మెట్రిక్ ఉపకారవేతనాల కోసం వివిధ ప్రభుత్వ - ప్రైవేట్ కళాశాలలో చదువుచున్న ఎస్సీ ,ఎస్టీ ,బీసీ - మైనారిటీ విధ్యార్థులు 31 జనవరి 2024 లోపు దరఖాస్తు చేసుకోవాలి. ఫ్రెష్ విధ్యార్థులు కులము, ఆదాయము, బ్యాంక్ పాస్ బుక్ పుస్తకం ఆధార్ కార్డు జిరాక్స్ కాఫీలు మరియు బోనాఫైడ్ సర్టిఫికెట్స్ మరియు చదువుతున్న కోర్సులకు సంబందించిన దృవ పాత్రలతో epass.cgg.gov.in వెబ్సైట్ నందు ధరఖాస్తూ చేసుకోవలెను. అలాగే రెన్యువల్ విధ్యార్థులు పాత దరఖాస్తు అప్లికేషన్ నెంబర్ - జిరాక్స్ పత్రాలతో దరఖాస్తు చేసుకోవలెను. సంబంధిత కళాశాలల యజమాన్యం మరియు ప్రిన్సిపల్స్ తమ కళాశాల యందలి అర్హత గల విధ్యార్థుల అందరితో ధరఖాస్తు చేయించి హార్డ్ కపిలను సంబంధిత సంక్షేమ శాఖ జిల్లాకార్యాలయాలకు పంపించవలసి ఉంటుంది.అదేవిదంగా సంబంధిత కళాశాలలలోని లాగిన్ లలో పేర్షి చేసి ఆన్ లైన్ లో కూడా ధరఖాస్తులను పంపించవలసిఉంటుంది. గత సంవత్సరంలోని పెండింగ్ ధరఖాస్తులను కూడా అందజేయ వలసినదిగా కోరుచున్నాము. త్వరలో జరగబోయే ఉపకార వేతనముల రివ్యూ సమావేశానికి పూర్తి స్థాయిలో సందిగ్దంగా ఏర్పాటు